# మనం కావలెను

జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

**కావలసిన ప్రాంతాలు :**

కరీంనగర్ జిల్లా : సైదాపూర్, గంగాధర, గన్నేరువరం, హుజురాబాద్ ఆర్.సి. రామడుగు జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలలో స్టాఫ్ రిపోర్టర్లు మరియు మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076





# మనం
## కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

ఆదివారం | 10 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 8









# ప్రధాన పార్టీలకు 'సింహం' ముప్పు

- ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ వైపు అసమ్మతుల చూపు
- ఎఐఎఫ్‌బి నేతల టచ్‌లో ప్రధాన పార్టీల నాయకులు
- సింహం గుర్తుపై పోటీకి సై





కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): రాబోయే శాసనసభ ఎన్నికల్లో అన్ని ప్రధాన పార్టీలకు సింహం ముప్పు తప్పేలా లేదు. ఇంతకాలం వివిధ పార్టీల కోసం పనిచేసి ఎన్నికల బరిలో నిలిచే అవకాశం రాని నాయకులంతా ప్రస్తుతం ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ వైపు దృష్టి సారిస్తున్నారు. ప్రధానంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీల్లోని ఆశావహులు తమకు టికెట్ రాని పక్షంలో ఎఐఎఫ్‌బి తరపున బరిలో నిలిచేందుకు యత్నాలు సాగిస్తున్నారు. గత శాసనసభ ఎన్నికల్లో రామగుండం నుంచి ఈ పార్టీ తరపున పోటీ చేసిన కోరుకంటి చందర్ విజయం సాధించారు. అదే విధంగా పలు ప్రాంతాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఈ పార్టీ అభ్యర్థులు విజయం సాధించడమే కాకుండా, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పార్టీ క్యాడర్‌ను పెంచుకుంటూ వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రధాన పార్టీల్లో టిక్కెటు రాని పక్షంలో ఎఐఎఫ్‌బి తరపున బరిలో నిలిచేందుకు వేదికను సిద్ధం చేసుకుంటున్నారు. అధికార పక్షమైన బిఆర్ఎస్ నుంచి ఉమ్మడి జిల్లాలోని

మిగతా 2లో..

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి తోనే తెలంగాణ సాధన : మంత్రి కొప్పుల



7లో

## కాళోజీని నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలి : మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): తెలంగాణ భాషను, యాసలోని మాధుర్యాన్ని తన రచనలతో ఎలుగెత్తి చాటిన ప్రజా కవి కాళోజి నారాయణరావును నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర బిసి సంక్షేమం, పౌర సరఫరా శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శనివారం తెలంగాణ భాషా దినోత్సవం, ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధులు, పద్మవిభూషత్ కాళోజి నారాయణ రావు 109 జయంతిని పురస్కరించుకొని రేకుర్తిలోని కాళోజి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ స్వరాష్ట్ర ఉద్యమానికి తన రచనలతో స్ఫూర్తినందించిన సాంస్కృతిక సౌరభం కాళోజి అని అభివర్ణించారు. పుట్టుక నీది, చావు నీది.. బతుకంతా దేశానిది అని నినాదించిన ప్రజా కవి కాళోజీ జీవితం అంతా తెలంగాణ భాష, సాహితీ సేవ దిశగా సాగిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై. సునీల్ రావు, కొత్తపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రుద్రరాజు, బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, అల్ఫోర్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్‌ను కలిసిన ఎమ్మెల్యేలు



మంచిర్యాల, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్‌ను జిల్లాలోని బిఆర్ఎస్ శాసనసభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం సచివాలయానికి వెళ్లిన శాసన సభ్యులు బాల్క సుమన్, నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్యతో పాటు మాజీ శాసనసభ్యులు గడ్డం అరవింద్ రెడ్డి , మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్‌లు కెటిఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

## జ్వరంతో బాధపడుతూ మహిళా మృతి



ముత్తారం,సెప్టెంబర్ 09 మనం న్యూస్ : ముత్తారం మండలం మచ్చుపేటకు చెందిన పందిళ్ళ రాధా 35 మహిళ గత నాలుగు రోజులుగా జ్వరంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి మృతి చెందింది. గత నాలుగు రోజుల నుంచి తీవ్ర జ్వరంతో బాధపడుతూ రక్త కణాలు తగ్గడంతో కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. శుక్రవారం రాత్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయినట్లు స్థానికులు తెలిపారు. మృతురాలికి భర్త రవి ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

## గుట్టుగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడం ఏంటి..?

### బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ ప్రవీణ్ రావు



కరీంనగర్, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): బిఆర్ఎస్ ప్రభుత్వానికి సరైన రీతిలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడానికి దమ్ము, ధైర్యం లేదని అందుకే గుట్టుగా విడుదల చేసిందని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్ పల్లి ప్రవీణ్ రావు వ్యాఖ్యానించారు. కనీసం స్కూల్ ఎడ్యుకేషన్ వెబ్ సైట్లో నైనా నోటిఫికేషన్ రిలీజ్ సంబంధించిన విషయాన్ని పెట్టలేదని, నోటిఫికేషన్ పై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో దీన్నిబట్టి అర్థం చేసుకోవాలన్నారు. శనివారం నగరంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నోటిఫికేషన్ కోసం అభ్యర్థులు కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 5వేల89 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చే విధానంలో ప్రభుత్వం అనుసరిస్తున్న పద్ధతి సరికాదన్నారు. 15వేల పోస్టులు ఖాళీలు ఉంటే తక్కువ పోస్టులతో నోటిఫికేషన్ రావడంతో అభ్యర్థుల నుండి తీవ్ర వ్యతిరేకవత వస్తుందనే బిఆర్ఎస్ ప్రభుత్వం జంకుతుందనే విషయం స్పష్టంగా అర్థమవుతుందని ఆయన విమర్శించారు.రాబోయే ఎన్నికలను దష్టిలో ఉంచుకొని కెసిఆర్ ప్రభుత్వం కంటి తుడుపు చర్యగా డీఎస్సీ నోటిఫికేషన్ రిలీజ్ చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి దమ్ము, ధైర్యముంటే డీఎస్సీ నోటిఫికేషన్ పై బహిరంగ ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రధాన పార్టీలకు ‘సింహం’ ముప్పు

మొదటి పేజీ తరువాయి..

13 నియోజకవర్గాల్లో ఆశావహుల సంఖ్య ఎక్కువగానే ఉంది. కానీ బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ మాత్రం సిట్టింగ్‌లకే తిరిగి అవకాశమివ్వడంతో అసమ్మతి నివురుగప్పిన నిప్పులా గుట్టుగా ఉంది. ఈ నేపథ్యంలో ఆయా స్థానాల్లో టికెట్ ఆశించి భంగపడ్డ నేతలు ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ తరపున బరిలో నిలవాలన్న ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. బిఆర్ఎస్‌లోని రామగుండం, పెద్దపల్లి, చొప్పదండి, మానకొండూరు, హుజురాబాద్, వేములవాడ, జగిత్యాల, కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన పలువురు నాయకులు ఇప్పటికే ఎఐఎఫ్‌బి నేతల వద్ద టికెట్ ప్రస్తావన తీసుకువచ్చినట్లు సమాచారం. అదే విధంగా బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు సైతం సింహం గుర్తుపై పోటీ చేసేందుకు సంసిద్ధులవుతున్నట్లు తెలిసింది. ఇటీవల కాంగ్రెస్, బిజెపిలకు రాజీనామా చేసిన ముఖ్య నాయకులు సైతం ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్‌లో చేరి ఎన్నికల రంగంలో దిగేందుకు సిద్ధమవుతున్నట్లు వారి అనుచరులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలోనే వారి అనుచరులతో సమావేశాలు కూడా నిర్వహించినట్లు తెలిసింది. ఎలాగైనా ఎన్నికల బరిలో నిలిచి సత్తా చూపించాలని ఆయా సమావేశాల సందర్భంగా నేతల అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ తరపున ప్రధాన పార్టీల అసమ్మతి నేతలు పోటీ చేసిన పక్షంలో గెలుపోటములపై తీవ్ర ప్రభావం చూపించనుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గత ఎన్నికల సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని రామగుండం నియోజకవర్గంలో ఎఐఎఫ్‌బి విజయం సాధించడం, ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ఆ పార్టీ క్యాడర్‌ను పెంచుకోవడం మిగతా పార్టీల విజయావకాశాలను ప్రభావితం చేస్తుందన్న వాదన వినిపిస్తుంది. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ఇటు ప్రజలు, అటు నాయకులను ఆకర్షిస్తోన్న ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఈ సారి జరుగనున్న ఎన్నికల్లో ఏ మేరకు ప్రభావం చూపించనుందో వేచి చూడాల్సిందే..

### బలపడనున్న ఎఐఎఫ్‌బి:

ఉమ్మడి జిల్లాలోని ప్రధాన పార్టీల అసమ్మతి నేతలు ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్‌లో చేరిన పక్షంలో ఈ పార్టీ మరింత బలపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధుల బలమున్న ఎఐఎఫ్‌బి, ప్రధాన పార్టీల్లోని ముఖ్య నాయకుల చేరికతో మరింత ఉత్సాహంగా ఎన్నికల కదనరంగంలోకి దూకే యత్నాలు ప్రారంభించింది. ఇప్పటికే పలు పార్టీల ముఖ్య నాయకులు, సెకండ్ క్యాడర్ పార్టీలో చేరేందుకు ప్రస్తావన తీసుకురావడం, ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతుండడం ఎఐఎఫ్‌బి శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఇదిలా ఉండగా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందే ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ ఎన్నికల శంఖారావాన్ని పూరించింది. కరీంనగర్ జిల్లా కేంద్రంతో పాటు పలు ప్రాంతాల్లో ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి సారథ్యంలో ప్రచార కార్యక్రమాన్ని ఉధృతంగా సాగిస్తోంది. ప్రత్యేకంగా రూపొందించిన వాహనాలతో ప్రజల్లోకి వెళుతూ, పార్టీ సిద్ధాంతాలు, ఇతర పార్టీలు, ప్రభుత్వాలు చేపడుతోన్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ ప్రచారాన్ని సాగిస్తున్నారు. తమ పార్టీ క్యాడర్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలను ఎఐఎఫ్‌బిలో చేర్చుకుని ఎన్నికల సమరంలో సమర్థవంతంగా నిలిచేందుకు జోజిరెడ్డి యత్నాలు సాగిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని పలు నియోజకవర్గాలకు చెందిన నాయకులు సైతం ఈయనను కలిసి, పార్టీ నుంచి పోటీ చేసేందుకు మార్గం సుగమం చేసుకున్నట్లు తెలిసింది.

## శాంతియుత ధర్నాను విజయవంతం చేయాలి

### ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ సభ్యులు పరమేశ్వరి




రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): ఈ నెల 11న జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న శాంతియుత ధర్నాకు బిసి, ఎస్సీ, ఎస్టీ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ సభ్యులు కేసుగాని పరమేశ్వరి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న పార్టీలకు నాయకత్వం వహిస్తున్న ఏడు శాతం అగ్రకులాల వ్యక్తులు వెంటనే తొలగిపోవాలని, 93 శాతం ఉన్న బీసీ, ఎస్టీ, ఎస్సీ ప్రజల చేతిలో పార్టీలను పెట్టాలని డిమాండ్ చేస్తూ, ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆగస్టు 15న రాష్ట్రంలోని ఏడు రాజకీయ పార్టీలకు బహిరంగ లేఖ రాసినట్లు తెలిపారు. 93 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు పార్టీల అధ్యక్ష పదవిని వెంటనే ఇవ్వాలని లేఖలో కోరారన్నారు. ఇప్పటివరకు బీసీ,ఎస్సీ, ఎస్టీలకు అధ్యక్ష పదవులు, ఎస్సీలకు ముఖ్యమంత్రి పదవిని ఇచ్చి సామాజిక న్యాయం చేయలేదన్నారు. రాజకీయ పక్షాలకు తీరుకు నిరసనగా ఈ నెల 11న నిర్వహించనున్న శాంతియుత ధర్నాలో అన్ని కులాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పరమేశ్వరి కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎడపెల్లి బాబు, రాష్ట్ర కార్యదర్శి గడ్డం హరీష్ గౌడ్, జిల్లా కార్యదర్శి ఉల్లెందుల అరుణ్, నాయకులు కటుకూరి బాలరాజు, జిల్లెల మహేష్, కుర్మ సురేష్, కుడుకల మధు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిసెంట్ స్కూల్ వారి ఆధ్వర్యంలో గ్రీన్ డే సెలబ్రేషన్స్

కాల్వశ్రీరాంపూర్,సెప్టెంబర్ 09 మనం న్యూస్ : కాల్వశ్రీరాంపూర్‌లోని ఇప్పలపల్లి గ్రామపరిధిలో గల క్రిసెంట్ ఉన్నత పాఠశాలలో గ్రీన్ డే కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్రిసెంట్ ఉన్నత పాఠశాలల కరస్పాండెంట్ శ్రీ సయ్యద్ వజహతుల్ల ఆయాజ్ సభాధ్యక్షులుగా నిర్వహించగా ఇప్పలపల్లి సర్పంచ్ సంగీతా మహేందర్, పెగడపల్లి సర్పంచ్ సంగాతా మహేందర్,పెగడపల్లి సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేష్,డాక్టర్ శ్రీనివాస్, ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెట్లను పెంచాలని పర్యావరణాన్ని రక్షించాలని చెట్లను నరకవద్దని వారు సూచించారు. పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటికొక చెట్టు నాటాలని ఒక చెట్టు నరుకుతే ఐదు చెట్లను పెంచాలని వారు కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ నసీర్ మాట్లాడుతూ చెట్లను పెంచడంతో పాటు మన చూట్టు ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వాడడం నిషేధించాలని కోరారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు మొక్కల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బైరి రాజా వీరు జాఫర్ ఆలీ నాజిమ్,పద్మజ,మౌనిక,ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# ప్రభుత్వ హామీలు వెంటనే నేరవేర్చాలి

## టిడిపి నియోజకవర్గ ఇంచార్జి రాంబాబు గౌడ్

వేములవాడ టౌన్, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నేరవేర్చాలని వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి పులి రాంబాబు గౌడ్ డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ శనివారం తహసీల్దార్ మహేష్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రాంబాబు గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల పంట రుణమాఫీ సకాలంలో చేయకపోవటం వలన వడ్డీ పెరిగి రైతులకు ఇబ్బందిగా ఉందని, వెంటనే రైతులకు వడ్డీతో లక్ష రూపాయలు మాఫీ చేయాలన్నారు. నిరుద్యోగులకు 3వేల16 రూపాయల నిరుద్యోగ భృతి వెంటనే ఇవ్వాలని, నోటిఫికేషన్లు ఇచ్చి కాలయాపన చేయకుండా ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. దళితులకు మూడెకరాల భూ పంపిణీ చేయాలని, దళిత బంధును ప్రతి ఇంటికి వెంటనే ఇవ్వాలని పేర్కొన్నారు. బిసి, ఎస్టీ, మైనారిటీ బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇండ్లు లేని నిరుపేదలకు, ఇల్లు కట్టుకొని మధ్యలో ఆగిపోయిన వారికి సైతం ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించకుండా ఎస్సీలకే ఖర్చు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ముప్పిడి శ్రీధర్, రాష్ట్ర నాయకులు ముంజ ఉమెందర్ గౌడ్, వేములవాడ మండల అధ్యక్షులు రామస్వామి గౌడ్, మైనార్టీ నాయకులు వలీ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే రసమయిని కలిసిన నాయకులు

తిమ్మాపూర్, సెప్టెంబర్ 9 (మనం న్యూస్)ః మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను మున్నూరుకాపు సంఘం నాయకులు శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మూడో సారి పోటీ చేసే అవకాశం లభించినందుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అల్గునూర్ 8వ డివిజన్ మున్నూర్ కాపు సంఘం నాయకులు సల్ల రవీందర్, చిందం మల్లేశం, సల్ల కిష్టయ్య, సల్ల జితేందర్, రాజయ్య, పురంశెట్టి అనోహర్, సల్ల మహేందర్, చిందం కనుకయ్య, మహేష్, తిరుపతి, కృష్ణ, కనుక య్య, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామికం

## వేములవాడ నియోజకవర్గ టీడీపీ: ఇంచార్జ్ అధ్యక్షులు పులి రాంబాబు



వేములవాడ టౌన్, సెప్టెంబర్ 9, (మనం న్యూస్): చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామికమని వేములవాడ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ అధ్యక్షులు పులి రాంబాబు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడుపై కక్ష సాధింపుగా కేసులు పెట్టి అన్యాయంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నలభై సంవత్సరాలుగా తెలుగు ప్రజలకు నిస్వార్థంగా సేవ చేసిన వ్యక్తిపై తప్పుడు కేసులు బనాయించి, రాక్షసానందం పొందుతున్న ఏ పి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న పనులను చూసి తెలుగు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. జైలుకు వెళ్లి ఆర్థిక నెరస్థుడిగా ఉన్న జగన్ తనలాగే చంద్రబాబును కూడా ఎటువంటి ఆధారాలు లేకున్నా ఒక్కరోజైనా జైల్లో పెట్టి, రాజకీయమచ్చ తేవాలని కుట్రపూర్తిగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అరాచకాలపై విచారణ జరిపి జగన్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ముంజ ఉమేందర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు ముప్పిడి శ్రీధర్, కరీంనగర్ పార్లమెంటు నాయకులు గిన్న రవి, వాలి మమ్మద్, రాజేశంజ్ రాహుల్ తదితరులు ఉన్నారు.

# పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు



కరీంనగర్, సెప్టెంబర్ 9 (మనం న్యూస్)ః స్థానిక పారమిత హెరిటేజ్ పాఠశాలలో కాళోజీ జయంతి సందర్భంగా తెలంగాణ భాష దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులంతా నృత్యాలు, ఉపన్యాసాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పలువురిని అలరించారు. తెలంగాణ భాషా ప్రాముఖ్యత అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు వివిధ తెలుగు పండితుల వేషధారణలో వచ్చి కార్యక్రమానికి వెలుగు తెచ్చారు. విద్యార్థులచే నిర్వహించబడిన ఏకపాత్రాభినయం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పారమిత పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు ఉపాధ్యాయులు, విద్యార్థులందరికీ తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, వినోద్ రావు, వియుయం.ప్రసాద్, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు రబీంద్ర పాత్రో, రాము, హరిప్రియ, సరిత, తెలుగు ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# చేనేత కళాకారుడు హరిప్రసాద్ మరో అద్భుత సృష్టి



సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 9 (మనం న్యూస్)ః సిరిసిల్లకు చెందిన కళాకారుడు వెల్ది హరిప్రసాద్ మరో అద్భుతాన్ని సృష్టించారు. భారత దేశంలో తొలిసారి ప్రతిష్టాత్మక ఎ20 సమావేశాలు దేశ రాజధాని ఢిల్లీ వేదికగా ప్రారంభమైన వేళ 20 దేశాల అధ్యక్షులకు తన చేనేత కళతో స్వాగతం పలకే విధంగా కళాఖండాన్ని సృష్టించారు. ఈ క్రమంలో 20దేశాల అధ్యక్షుల ఫొటోలతో పాటు భారత దేశ పటంలో మూడు రంగుల మధ్యలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ అభివాదం చేస్తూ స్వాగతం పలుకుతున్న చిత్రాలతో పాటు ఇరువైపులా ఎ20 లోగో వచ్చే విధంగా రెండు మీటర్ల వస్త్రాన్ని వారం రోజులు శ్రమించి తయారుచేశారు. గతంలో ఎ20 లోగోను వస్త్రంపై నేసి ప్రధాని మంత్రికి పంపగా మన్ కి బాత్ కార్యక్రమంలో హరిప్రసాద్ విషయాన్ని ప్రధాని ప్రస్తావించడం విశేషం. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ తనకు అవకాశం కల్పిస్తే ప్రధాని మోడీకి స్వయంగా అందజేస్తానన్నారు.

# ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లను సద్వినియోగం చేసుకోవాలి



ఇల్లంతకుంట సెప్టెంబర్ 9 (మనం న్యూస్): వంతడుపుల గ్రామంలో సుదగోని స్వప్న శ్రీనివాస్ కి పిఎంఎఫ్ఎఏఈ పథకం ద్వారా ఏర్పాటు చేసిన పిండి గిర్నిని ప్రారంభజంచారు.ఈ సందర్భంగా ఏపీఎం వాణిశ్రీ శ్రీనాథ్ గౌడ్ మాట్లాడుతూ మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడడం కోసం ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు సబ్సిడీ అందిస్తుందన్నారు. మహిళా సంఘాలు ఈ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్ట వెంకటరెడ్డి , ఏపిఎం వాణిశ్రీ , వీవో అధ్యక్షురాలు మౌనిక, సిసి రాంచంద్రారెడ్డి, సదయ్య, వెంకటేశం ఓబీలు ,వివోఏలు సుజాత, పద్మలత మరియు సభ్యులు పాల్గొన్నారు.

# బీజేపీ టిక్కెట్‌కు దరఖాస్తు చేసుకున్నప్రతాప రామకృష్ణ

వేములవాడ టౌన్, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): వేములవాడ నియోజకవర్గ బీజేపీ టిక్కెట్ కు జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ శనివారందరఖాస్తు చేసుకున్నారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వేములవాడ నుండి తనకు టికెట్ కేటాయించాలని కోరుతూ దరఖాస్తును హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు ఆకుల విజయకు అందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూగత 42 సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేస్తూ, అధికారంలో ఉన్నా, లేకున్నా సిద్ధాంతాల కోసం పనిచేస్తున్నామని అన్నారు. వేములవాడ నియోజకవర్గం ఏర్పడిన నాటి నుండి ఇతర పార్టీలు ఆధిపత్యం చెలాయించాలని, ఈసారి వేములవాడ నుండి పార్టీ తరపున ఎవరికి టికెట్ ఇచ్చిన పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలన్నారు. పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేస్తున్న తనకు వేములవాడ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం ఇవ్వాలని కోరుతున్నట్లు రామకృష్ణ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, ఎంపీపీ బండ మల్లేశం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోపు బాలరాజు, పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు, మండల అధ్య



క్షులు ముంజం శ్రీనివాస్, పొంచెట్టి రాకేష్, జక్కుల తిరుపతి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సంటి మహేష్, కిసాన్ మోర్చ అధ్యక్షులు కోల కృష్ణ స్వామి, మిరియాల్ కార్ బాలాజీ, ఎర్రం మధు, సురువు వెంకట్, ఒగ్గు భాస్కర్,సగ్గు రాహుల్, ఎగుర్ల అనిల్ అన్ని మండలాల బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ
# జగన్ దిష్టిబొమ్మ దగ్ధం



కరీంనగర్, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ టిడిపి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి గంగాధర కనుకయ్యముదిరాజ్ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌక్‌లో ఎపి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను శనివారం దగ్ధం చేశారు. అనంతరం కనకయ్య ముదిరాజ్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడును అర్ధరాత్రి వేళ అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. చంద్రబాబు అరెస్టు ఉద్దేశ్యపూర్వక, ఉన్మాద చర్యగా అభివర్ణించారు. దాదాపు 16 నెలలు జైలు జీవితం గడిపి, 32 కేసుల్లో ప్రధాన ముద్దాయిగా ఉన్న జగన్‌కు ముఖ్యమంత్రిగా ఉండే అర్హత లేదని, వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడును తక్షణమే విడుదల చేయాలని, లేని పక్షంలో తెలుగు రాష్ట్రాల్లో టిడిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కళ్యాడ పు ఆగయ్య మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మచ్చలేని మనిషని, ఆయన మీద బురద జలడమే లక్ష్యంగా లేనిపోని అక్రమ కేసులు పెట్టి జగన్మోహన్ రెడ్డి అరెస్టు చేయించారన్నారు. 40 కేసులలో ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆయన అవినీతి కప్పిపుచ్చుకోవడానికే చంద్రబాబుపై కుట్రలకు పాల్పడుతున్నారన్నారు. సంబంధం లేని విషయంలో కేసు నమోదు చేయడం, ఎఫ్ఐఆర్‌లో పేరు లేని చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయించడం జగన్ ప్రభుత్వ తీరుకు అద్దం పడుతోందన్నారు. వాస్తవాలను తెలుగు రాష్ట్రాల ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే జగన్ ప్రభుత్వం కూలిపోవడం ఖాయమన్నారు. చంద్రబాబు నాయుడును వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం, మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ ఎడ్ల వెంకటయ్య, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్, పార్లమెంట్ ఉపాధ్యక్షులు సందబోయిన రాజేశం,పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తీగుట్ల రమేష్, పార్లమెంట్ అధికార ప్రతినిధి దాసరి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎర్రవెల్లి రవీందర్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఎర్రవెల్లి వినీత్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సాయిల్ల రాజమల్లయ్య, ఎస్సీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు సదానందం, వాణిజ్య సెల్ పార్లమెంట్ అధ్యక్షులు ఎలిమిళ్ళ కిషన్, పట్టణ అధ్యక్షులు రొడ్డ శ్రీధర్, ప్రధాన కార్యదర్శి హయాగ్రీవాచారి, సీనియర్ నాయకులు రొడ్డ శ్రీనివాస్, లక్ష్మణరావు, మేకల రాజ మల్లయ్య, తుంగ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ, నాగ దేవతల విగ్రహ ప్రతిష్ఠ



తిమ్మాపూర్, సెప్టెంబర్ 09 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్ గ్రామంలో శనివారం పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. నుస్తులాపూర్ సర్పంచ్ బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు రావుల రమేష్ ఆధ్వర్యంలోవేద పండితుల మంత్రోశ్చరణలు, హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నుస్తులా పూర్ ఉప సర్పంచ్ బేతి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ కొత్త తిరుపతిరెడ్డి, వంగాల శ్రీనివాస్ రెడ్డి, నూనె సురేష్, సంజీవరెడ్డి, ఎన్నం బాల్ రెడ్డి, ఇనుకొండ రాజిరెడ్డి, పడాల రామస్వామి, గట్టయ్య యాదవ్, నరసయ్య యాదవ్, రమణాచారి, రవీంద్రచారి, బ్రహ్మాచారి, అంజిరెడ్డి, నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి,రమేష్, పద్మ, తో పాటు ప్రజలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆదివారం బోనాల జాతరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు సర్పంచ్ రావుల రమేష్ తెలిపారు.

## ఇంటర్మీడియట్ స్పాట్ అడ్మిషన్స్ కొరకు దరఖాస్తులు చేసుకోగలరు

### ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్



సుల్తానాబాద్,సెప్టెంబర్ 09 మనం న్యూస్ ః సుల్తానాబాద్ మండలం గర్రెపల్లిలో గల ప్రభుత్వ తెలంగాణ స్టేట్ మోడల్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరమునకు సంబంధించిన ఎంపిసి, బైపిసి, సిఇసి,ఎంఇసి గ్రూపులలో సీట్లు కొరకు దరఖాస్తు చేసుకోగలరని,బాలికలకు ప్రత్యేక హాస్టల్ సౌకర్యం కలదు కావున ఆసక్తి కల విద్యార్థిని విద్యార్థులు నేరుగా మోడల్ జూనియర్ కాలేజీలో అడ్మిషన్ పొందగలరని శనివారం ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ



ముత్తారం,సెప్టెంబర్ 09 మనం న్యూస్ ః హైదరాబాద్‌లో ఆర్టీసీ కళాభవన్ నందు జరిగిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన మండల అధ్యక్షులు బ్లాక్ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో శనివారం కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వైనాల రాజు ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ బాలాజీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాబోయే వంద రోజుల్లో మండల పార్టీ అధ్యక్షులపై బాధ్యత ఉందని సెప్టెంబర్ 19వ తారీఖు వరకు బిఎల్‌ఏలను నియమించి ఓటర్ జాబితాలో తప్పుడు తడకలుగా ఉన్నటువంటి వాటిని సరిదిద్ది ప్రతి ఓటును నిశితంగా పరిశీలించాలని సూచించడం జరిగింది. ఈ బాధ్యత మండల కాంగ్రెస్ అధ్యక్షులపై ఉన్నందున కష్టపడ్డ ప్రతి మండల కాంగ్రెస్ అధ్యక్షుడికి ప్రభుత్వం వచ్చిన తర్వాత అత్యంత ప్రాధాన్యత ఇస్తామని పిసిసి లో కూడా పర్ఫామెన్స్ ఆధారిత క్యాటగిరిగా చూస్తాము అని ఏఐసిసి సెక్రెటరీ శ్రీధర్‌బాబు చెప్పడం జరిగింది.

## ముదిరాజులలో రాజకీయ ఆర్థిక చైతన్యం రావాలి



శంకరపట్నం సెప్టెంబర్09( మనం న్యూస్ ): మానకొండూర్ మండల కేంద్రం లో ఈ నెల 13 న నిర్వహించే మత్స్యకారుల చైతన్య సదస్సును విజయవంతం చేయాలని ముదిరాజ్ జిల్లా నాయకులు పెసరు కుమారస్వామి ముదిరాజ్, మాల కనకయ్య ముదిరాజ్ లు అన్నారు. శంకరపట్నం మండలంలోని మొలంగూర్ ఎక్స్ రోడ్ వద్ద వి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్లో శంకరపట్నం మండలం ముదిరాజ్ ముఖ్య నాయకుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముదిరాజ్ జిల్లా నాయకులు పెసరు కుమారస్వామి ముదిరాజ్, మాల కనకయ్య ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ లు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని అన్నారు.అనంతరం శంకరపట్నం మండల ముదిరాజ్ సంఘం మండల కార్యవర్గాన్ని నియోజకవర్గ ఇన్చార్జి కీసర సదానందం ప్రధాన కార్యదర్శి కీసర సంపత్ ల సమక్షంలో జిల్లా నాయకుల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. శంకరపట్నం మండలం ముదిరాజ్ సంఘం కార్యవర్గం అధ్యక్షులు నూనె రవీందర్,ప్రధాన కార్యదర్శి పాలేపు తిరుపతి , ఉపాధ్యక్షులు అరిగే ప్రభాకర్ ,భూమ శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు కూనచుల మహేందర్ , నెల్లి సమయ, భూమ సంపత్, గరిగే కోటేష్, నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు నెల్లీ శంకర్ , ఉపాధ్యక్షులు కూన శంకర్, బైక రాజమౌళి, మానకొండూరు మండల అధ్యక్షులు బోయిన వెంకటేష్, ఉపాధ్యక్షులు తల్లపెల్లి శేఖర్,సహకార సంఘాల అధ్యక్షులు గుళ్ల పాపయ్య , నూనె నరేందర్ ,రాయనవేణి మల్లయ్య,నూనె రవి, నేదురు సదా నంద , నేదురు రాజు, భూమ రవీందర్ , రాయవేని రవీందర్ పాల్గొన్నారు.



### పుట్ట మధు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి

## బిఆర్ఎస్ పార్టీలో యువకులు చేరిక

ముత్తారం,సెప్టెంబర్ 09 మనం న్యూస్ ః ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామం నుండి నూతనంగా ఓటు హక్కు కల్పించుకొని బిఆర్ఎస్ పార్టీ పుట్ట మదన్న చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఎంపిపి జక్కుల ముత్తయ్య ,జె డ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్ కుమార్ ,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమారులు తెలిపారు. నూతన ఓటర్ నమోదు చేసుకున్న 20 మంది యువకులు అల్లం ప్రశాంత్,పెయ్యాల శ్రీనాథ్,ఒడ్నాల శ్రీకాంత్,మండల రమేష్,మండల అజయ్,పాంచాల అరవింద్,చంద రూపేష్,కేతిరి విజయ్‌కుమార్,మండల చందు,దామ రమేష్,దామా నరే ష్,గౌడ రాకేష్,గసిగంటి అభిరామ్,ఏళ్లింకి మాధవ్,పొన్నం రాజు,ద్యాగలి వినోద్,కొలిపక రవితేజ,దొంగల మనోజ్,వీరు అందరూ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,మాజీ ఎమ్మెల్యే,పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మధుకర్ సమక్షంలో పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి,ఈ ప్రాంతంలోని పేద ప్రజలకు,మంథని నియోజకవర్గ పేద విద్యార్థులకు హైదరాబాద్‌లో హాస్టల్ వసతి,ఇంతకీ ముందు చేపట్టిన మధ్యాహ్న భోజనం,మంథనిలోని పేద విద్యార్థులకు ఫ్రీగా బస్ పాస్ సౌక ర్యం,అండగా నిలుస్తున్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్‌కి అండగా నిలిచి ఆయన గెలుపు కోసం మీలాంటి యువకుల సహకారం ఉండాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో మంథని గడ్డపై గులాబీ జెండా ఎగురడం,మధన్న గెలుపు ఖాయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓడేడు ఎంపిటిసి కిషన్‌రెడ్డి,ముత్తారం ఎంపిటిసి రవీందర్‌రావు,పిఏసిఎస్ చైర్మన్ రాజిరెడ్డి,పిఏసిఎస్ వైస్ చైర్మన్ పోతిరెడ్డి రమణారెడ్డి, అడవిశ్రీరాంపూర్,గ్రామ ఉపసర్పంచ్ మద్దెల దివాకర్,బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నిమ్మతి రమేష్,పెయ్యాల రవి,సోమిడి శ్రీను,దుబాసి శ్రీను,గట్టు రమేష్,ఒడ్నాల రవి,దామ రాజు,సట్ల సదయ్య,దామ మల్లేష్,సాధ కుమార్,కలవేన సంతోష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నా జీవితం ప్రజా సేవకే అంకితం

## రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని, నవంబర్ 9 (మనం న్యూస్):రామగుండం నియోజకవర్గ ప్రజల సేవకు తన జీవితాన్ని అంకితం చేశానని, తన చివరి శ్వాస ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేస్తానని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శనివారం స్థానిక 37వ డివిజన్‌లోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రజా అంకిత యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1993 సంవత్సరం నుండి విద్యార్థి దశ మొదలుకుని రాజకీయాల్లో అడుగుపెట్టినట్లు, సిఎం కేసీఆర్ నాయకత్వం తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమంలో కొప్పుల ఈశ్వర్ శిష్యరికంలో అలుపెరుగని పోరాటాన్ని చేశానన్నారు. 2018 సంవత్సరంలో ఎమ్మెల్యేగా గెలుపొందిన నాటినుండి రామగుండం ప్రజలకు సేవ చేయడమే పరమావధిగా పని చేస్తున్నామన్నారు. నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష మేరకు మెడికల్ కళాశాల, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, సబ్ రిజిస్టర్ కార్యాలయం ఈ ప్రాంతానికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. ఈ ప్రజా అంకిత యాత్ర ద్వారా పల్లె నిద్ర, బస్తీ నిద్రను చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, వారి సమస్యలు తెలుసుకుని సత్వరం పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. రామగుండం కార్పోరేషన్ లో 350 కోట్ల రూపాయల నిధులతో ప్రతి డివిజన్‌లో ప్రజలకు మౌలిక వసతులను కల్పించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసినట్లు చెప్పారు. నియోజకవర్గంలో విజయమ్మ పౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని, మహిళా సాధికారత కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలకు కుట్టు శిక్షణ ఉచితంగా అందించామన్నారు. యువతకు జాబ్ మేళా నిర్వహించి ఉద్యోగ్య అవకాశాలు మెరుగుపరిచినట్లు చందర్ వివరించారు. ఈ ప్రాంత నిరుద్యోగ నిర్మూలన కోసం ఇండస్ట్రియల్ ఐటీ పార్కుల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. సిద్దిపేట, సిరిసిల్ల తరహాలో రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో చిరునామాగా మార్చేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు పెంట రాజేష్, కొమ్ము వేణుగోపాల్, దొంత శ్రీనివాస్, కలవచెర్ల కృష్ణవేణి, జనగామ కవితా సరోజిని, పాముకుంట్ల భాస్కర్, కుమ్మరి శ్రీనివాస్, నాయకులు చిలకలపల్లి శ్రీనివాస్, దొమ్మేటి వాసు, చిలకలపల్లి సతీష్, మెతుకు దేవరాజు, జెవీ రాజు, పర్లపల్లి రవి,ఆడప శ్రీనివాస్, ఆదర్ సండె సమ్మారావు, ఇరుగురాళ్ల శ్రావన్, మేకల అబ్బాస్, కిషోర్, మానుపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపనకు ఏర్పాట్లు పూర్తి

### ప్రత్యేక పూజలు నిర్వహించిన సర్పంచ్ వేంకటేష్

చిగురుమామిడి, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లె గ్రామ పరిధిలోని బొల్లోనిపల్లిలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నెల 11న విగ్రహ ప్రతిష్టాపనా మహోత్సవం జరుగనుండగా అర్చకులు కిరణ్ శర్మ బృందం ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి గోపూజ, గురు ప్రార్థన, గణపతి పూజ, పుణ్యాహవాచనము, రక్షాబంధనం, యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన, ఋత్విగ్వరణం, నవగ్రహ, యోగినీ, వాస్తు, క్షేత్రపాలక, సర్వతోభద్ర మండలాది కలశ స్థాపన కార్యక్రమం జరిగింది. సాయంత్రం అగ్నిముఖం, గణపతి హోమం, సాయంకాల పూజ, అష్టావధాన సేవ, నీరాజనం, మంత్ర పుష్పం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సన్నీళ్ల వేంకటేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 10వ తేదీన హోమం పూజ కార్యక్రమాలు, 11న ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఉంటుందని,ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ హాజరుకానున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సంపత్, కాల్వల సంపత్ రెడ్డి, మల్లేశం, రాజు,కుమార్, శ్రీనివాస్, రాజిరెడ్డి , రాంరెడ్డి,సంపత్,నాగరాజు, రాజేశం,వెంకటస్వామి,తిరుపతి, రాజుకుమార్,నారాయణా, సదానందం, రవీందర్, రాకేష్, రాజేందర్,మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి



లక్షెట్టిపేట్, సెప్టెంబర్ 9 (మనం న్యూస్) : పండుగల సమయంలో శాంతి భద్రతలకు భంగం కలిగించవద్దని, ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఆర్.కృష్ణ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో రానున్న పండుగలను దృష్టిలో పెట్టుకొని మండలంలోని వివిధ మతాల పెద్దలు, కుల సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వచ్చే వినాయక చవితి పండగను పురస్కరించుకొని ఎలాంటి గొడవలు జరుగకుండా కుల మతాలకు అతీతంగా స్నేహపూర్వకంగా వేడుకలు జరుపుకోవాలన్నారు. ప్రతి వినాయక మండపం వద్ద నిర్వాహకులు తగిన అనుమతులు తీసుకోవాలని సూచించారు. స్నేహపూర్వక వాతావరణంలో పోలీసులు అందరికీ సహకరిస్తారని తెలిపారు. ఏమైనా ర్యాలీలు, వేడుకలు జరిపితే ముందుగా పోలీస్ లకు సమాచారం ఇవ్వాలని, పోలీసుల విధులకు సహకరించాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగితే ఉపేక్షించేది లేదని సిఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మణ్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలి

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు రమ్యారావు

కరీంనగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): విద్యాశాఖలోని సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు రేగులపాటి రమ్యారావు డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 9వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల శిబిరాన్ని సందర్శించిన రమ్యారావు వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యాశాఖలోని సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో మృతి చెందిన ఉద్యోగులకు 10 లక్షలు బీమాతో పాటు, ఐదు లక్షల రూపాయల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులందరికీ 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలని డిమాండ్ చేశారు. సంఘీభావం తెలిపిన పలు సంఘాలు రిలే నిరాహార దీక్షలకు ఎస్జీటీయూ రాష్ట్ర అధ్యక్షులు కరివేద మహిపాల్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీందర్, చికోటి



మాధవ్, రాష్ట్ర కార్యదర్శి జలపతి రెడ్డి, నరసింహస్వామి, భాస్కర్ రావు నారాయణస్వామి, టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్, జిల్లా జనరల్ సెక్రెటరీ అశోకరావు, మైనారిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా ప్రెసిడెంట్ అఫ్జల్ మోహినుద్దీన్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మల్లేశం, శ్రీనివాస్ లింగంపల్లి శ్రీనివాస్, మహేష్, బీసీ జిల్లా యువజన సంఘం కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్ బీసీ సంక్షేమ సంఘం సెక్రటరీ గాండ్ల రమేష్, టీపీసీసీ ఎస్సీ సెల్ స్టేట్ కన్వీనర్ శకుంతల సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జేఏసీ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి ఆంజనేయులు,సిఆర్పిల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండా రాజిరెడ్డి, ఎంఎస్ జిల్లా అధ్యక్షులు దీప్తి, సుకన్య, వరలక్ష్మి, కంప్యూటర్ ఆపరేటర్ల జిల్లా అధ్యక్షులు జిలాని, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ల జిల్లా అధ్యక్షుడు కనుకులరమేష్,మహేష్,అశోక్, సత్యం, డిపిఓ స్టాఫ్ రాజశేఖర్, శ్రీనివాస్,లక్ష్మీనారాయణ, భరత్,శ్రీనివాస్,ప్రభాకర్, రవిచంద్ర,బీస రమేష్, మహేందర్, రమేష్, నరోత్తం, నాగరాజు, మధు, రవిబాబు, చక్రపాణి, మహేష్, శ్రీనివాస్, మహిళా ఉద్యోగులు మంగ, పద్మ, రజిత, లలిత,కళావతి,అనిత, రాజేశ్వరి,తిరుమల,రజనీ,వనిత,మంజుల, స్వప్న, కీర్తి, శ్రీకన్య, సువర్ణ, అన్ని మండలాల నుండి 400 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.

# బండి, గంగులది ఫెవికాల్ బంధం

### చీకటి ఒప్పందం ప్రకారమే కేసులను నీరుగారుస్తున్నారు

### నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి

కరీంనగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): ఎంపి బండి సంజయ్ కుమార్, మంత్రి గంగుల కమలాకర్ ది ఫెవికాల్ బంధమని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం స్థానిక ప్రెస్ భవన్‌లో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి పై కేసులు వేయడం చీకటి ఒప్పందం కుదరగానే కేసులను నీరుగార్చడం బండి సంజయ్ కు పరిపాటి అయిపోయిందని ఈ కారణంగానే గ్రానైట్ కేసు, ఎన్నికల కేసు రెండిటినీ పక్కదోవ పట్టించే యత్నాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బండి సంజయ్ చిత్తశుద్ధి తో వ్యవహరిస్తే గంగుల ఎప్పుడో డిస్ క్వాలిఫై అయ్యే అవకాశం ఉండేదన్నారు. కరీంనగర్‌లో బిజెపి గంగుల కమలాకర్ కనుసన్నల్లో పని చేస్తుందని, పది మంది కార్పొరేటర్లున్నప్పటికి ఫ్లోర్ లీడర్‌ను ఎన్నుకోలేదని నరేందర్ రెడ్డి అన్నారు. రాబోయే ఎన్నికలలో రెండు పార్టీలు ఒకవైపు కాంగ్రెస్ పార్టీ ఒక వైపు పోటీ చేస్తాయని కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఎండి.తాజ్, శ్రవణ్ నాయక్, అఖిల్, కుర్ర పోచయ్య,దన్న సింగ్,మెతుకు కాంతయ్య,జెడి రమేష్,దండి రవీందర్,నెల్లి నరేష్,షబానా మహమ్మద్,లయక్,ముక్క భాస్కర్, చంద్రయ్య గౌడ్,కంకానాల అనిల్ కుమార్,రాజ్ కుమార్,జ్యోతి రెడ్డి,ఎగ్గడి శారద,శేహెన్,ఆశ్రాఫ్,మహమ్మద్ భారీ,కీర్తి కుమార్,బషీర్,జిలకర రమేష్,హనీఫ్,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



## దేవాపూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సిపి రాజేశ్వరి



మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ దేవాపూర్ పోలీస్ స్టేషన్ ను రామ గుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి కలిసి సందర్శించారు. మొదట గౌరవ వందనం స్వీకరించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. సిబ్బంది తో మాట్లాడి క్రమశిక్షణగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని, పోలీసుస్టేషన్ నిర్వహణ, పోలీస్ స్టేషన్లలో 5ఎస్ ఇంప్లిమెంటేషన్, ఫంక్షనల్ వర్టికల్స్ గురించి కోర్ట్ డ్యూటీ , రిసెప్షన్ , బిసి / పెట్రోల్ మొబైల్, టెక్ టీమ్స్ పనితీరు గురించి స్టేషన్ లోని వివరాలతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డయల్ 100 కాల్ వచ్చినప్పుడు సంఘటన స్థలం కు వెళ్ళడానికి పట్టే సమయం లను బ్లూ క్లోట్స్ సిబ్బంది ట్యాబ్ లలో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదయ్యే కేసుల సంబంధించి వివరాలను, పోలీస్ స్టేషన్ పరిధి, సరిహద్దు ప్రాంతాల వివరాలు, తరుచు ఉండే ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల పనితీరు, నేరాల నియంత్రణ గురించి తీసుకుంటున్న నివారణ చర్యల గురించి ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు అందించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని, శాంతి భద్రతల పరిరక్షణ బాధ్యత పోలీసులపై ఉందన్నారు. నేరాల నియంత్రణ కోసం సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజల్లో అవగాహన పెంచాలని అన్నారు. అనంతరం పోలీసు అధికారులతో కలిసి మొక్కలు నాటారు. సిపితో పాటు బెల్లంపల్లి ఏసిపి పి సదయ్య, సీఐ మహేందర్ రెడ్డిలు పాల్గొన్నారు

## బిసి మహిళా డిగ్రీ గురుకుల కళాశాలలో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

### ఆర్‌సిఓ గౌతం కుమార్ రెడ్డి

సుల్తానాబాద్,సెప్టెంబర్ 09 మనం న్యూస్ : బిసి మహిళా డిగ్రీ గురుకుల కళాశాలలో ప్రవేశాల కొరకు సెప్టెంబర్ 30లోగా దర ఖాస్తులు చేసుకోవాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ గౌతమ్ కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.మహిళా డిగ్రీ కళాశాలలో బిఏ(ఆర్థిక, రాజకీయ శాస్త్రం,చరిత్ర),బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్, బిఎస్సీ(గణితం,ఫిజిక్స్,కంప్యూటర్ సైన్స్), బిఎస్సి (బోటనీ, జువాలజీ ,కెమిస్ట్రీ) కోర్సులలో ప్రవేశం ఉంటుందని గౌతమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. బిసి మహిళా డిగ్రీ గురుకుల కళాశాలలో ప్రవేశం కొరకు ఇంటర్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని,గురుకుల కళాశాలలో విద్యార్థినులకు అన్ని రకాల వసతులు,సౌకర్యాలు ఉచితంగా అందించడం జరుగుతుందని,ఆసక్తి గలవారు సెప్టెంబర్ 30లోగా ప్రవేశ కొరకు ఇ.నం.6-20/ ఎఫ్2,శాస్త్రినగర్,సుల్తానాబాద్‌లో గల కళాశాలకు నేరుగా వచ్చి దరఖాస్తు చేసుకోవాలని,వివరాలకు సెల్ నంబర్ 9959383509 నందు సంప్రదించాలని ఆర్‌సిఓ గౌతం కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## బిజెపి టికెట్ కోసం దుర్గం మారుతి దరఖాస్తు



కొత్తపల్లి, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): రేకుర్తి విజయపురి కాలనీ చెందిన బిజెపి సీనియర్ నాయకులు, అడ్వకేట్ దుర్గం మారుతి రాబోయే ఎన్నికల్లో శాసనస భకు పోటీ చేసేందుకు టికెట్ కేటాయించాలని కోరుతూ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డికి శనివారం దరఖాస్తు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 13 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేసే అవకాశం తనకు కల్పించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. భారతీయ జనతా పార్టీలో 20 సంవత్సరాలుగా కొనసాగుతూ, కరీంనగర్ ఉమ్మడి మండల కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించానని, కరీంనగర్ ఉమ్మడి జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శిగా, దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించినట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా, తెలం గాణ రాష్ట్రంలో దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా 2019 వరకు పదవిలో బాధ్యతలు నిర్వహించినట్లు వెల్లడించారు. పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని ముందుండి జిల్లాలో అనేక కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని, కార్యకర్తగా, నాయకుడిగా అనేక ఉద్యమాలలో ప్రజా కార్యక్రమాలలో పాల్గొన్న తనకు అవకాశం తప్పకుండా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించాలి


### రామగుండం సిపి రెమా రాజేశ్వరి



మందమర్రి, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): మందమర్రి మండల పరిధిలోని గ్రామాలతో పాటు పట్టణంలో సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రజలు సహకరించాలని రామగుండం సిపి రెమా రాజేశ్వరి కోరారు. మందమర్రి సర్కిల్ కార్యాలయంతో పాటు పోలీస్ స్టేషన్ ను శనివారం బెల్లంపల్లి ఏసీపీ పంతాటి సదయ్యతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా హరిత హారం కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. సర్కిల్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేర నియంత్రణతో పాటు నేరాలు జరిగినప్పుడు వాటిని చేదించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహద పడతాయన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోని అన్ని గ్రామాలు, పట్టణాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం. జరుగుతుందని, అందుకు ప్రజలు కూడా సహకరించాలని ఆమె కోరారు. ప్రజలు పోలీసుల మధ్య సమన్వయంతో నేరాల నియంత్రణ సాధ్యమవుతుందన్నారు. ఎన్నికలు సమీపిస్తుండంతో కోల్బెల్ట్ ప్రాంతంలో సమస్యాత్మక పోలింగ్ కుంద్రాలను గుర్తించడం జరిగిందని ఎలక్షన్ కమీషన్ సూచన మేరకు ఎన్నికల నిర్వహణకు శిక్షణ పొందిన సిబ్బందితో భద్రత ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రానున్న వినియక చవితి, మిలాదున్నబీ. పండుగలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆమె సూచించారు. వినాయక నిమజ్జన వేడుక, మిలాదున్నబి ర్యాలీలు ఒకేరోజు ఉన్నందున్న సమన్వయంతో వేడుకలను నిర్వహించుకోవాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను క మిషనరేట్ పరిధిలో పటిష్టంగా అమలు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. నేరాలు జరిగినప్పుడు సకాలంలో పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ మహేందర్ రెడ్డి, ఎస్సైలు చంద్రకుమార్, అశోక్, గంగారాం, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానకొండూర్‌లో పర్యటించిన ఎమ్మెల్యే రసమయి

మానకొండూర్, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శనివారం మానకొండూరు మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా పచ్చునూర్ గ్రామ సర్పంచ్ నర్మెట్ట వసంత వీరయ్యల తనయుడు సాగర్ రిసెప్షన్‌కు హాజరైన ఆయన నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పిన్నింటి సుధాకర్ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, సర్పంచులు రొడ్డ పృధ్విరాజ్, మర్రి కొండయ్య, బొట్ల కిషన్, ఉప సర్పంచ్ దాసరి వేణుగోపాల్ రెడ్డి, ఎంపిటిసి సభ్యులు గోపు మధుసూదన్ రెడ్డి, బేతి రాజయ్య, పార్టీ నాయకులు కసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, శాతరాజు యాదగిరి, పార్నంది కిషన్, గడ్డి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుల నియామకం



కొత్తపల్లి, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులుగా బొమ్మకల్ గ్రామానికి చెందిన కామిరెడ్డి రాంరెడ్డి, కొత్తపల్లి మండల అధ్యక్షులుగా కమాన్ పూర్ గ్రామానికి చెందిన పంజాల స్వామి గౌడ్‌లను నియమిస్తూ టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాంరెడ్డి, స్వామిగౌడ్‌లు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లోని కాంగ్రెస్ కార్యకర్తలను సంఘటితం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. తమ నియామకానికి సహకరించిన మాజీ పార్లమెంటు సభ్యులు పొన్నం ప్రభాకర్, డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ నియోజకవర్గ నాయకులు మేనేని రోహిత్ రావుతో పాటు ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సంగోజీపేట చెరువు తూము వద్ద లీకేజ్

### రెండు తూముల నుండి వధాగా పోతున్న సాగునీరు

### అధికారుల నిర్లక్ష్యంపై రైతుల ఆగ్రహం

చిగురుమామిడి, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి, గాగిరెడ్డిపల్లి గ్రామాల సంగోజిపేట చెరువు రెండు తూములలో నుంచి పెద్ద ఎత్తున సాగు నీరు వృధాగా పోతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గాగిరెడ్డిపల్లి గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ చెరువు వల్ల దాదాపుగా కొన్ని వందల ఎకరాల్లో వ్యవసాయం సాగుబాటవుతున్నాయని పేర్కొన్నారు.గత కొన్ని రోజులుగా రెండు తూముల నుండి పెద్ద ఎత్తున నీళ్లు వెళ్తున్నప్పటికీ సంబంధిత అధికా





రులకు సమాచారమిచ్చిన పట్టించుకోవడంలేదని అక్కడి రైతులు వాపోతున్నారు. కరువులో రైతులకు ఎంతో ఆసరాగా నిలిచే ఈ సాగునీరు వృధాగా పోవడం వల్ల భవిష్యత్తులో రైతులకు నీరు లేకుండా పోతుందన్నారు.ఈ చెరువు వల్ల మండలంలోని చాలా గ్రామాలకు పంటలు పండించుకోవడానికి నీరందుతుందని,దీనిని పలుమార్లు నీటి నీటిపారుదల శాఖ సంస్థ అధికారులకు తెలిపిన పట్టించుకోవడం లేదని,కావున సంబధిత అధికారులు ఈ సమస్యని త్వరగా పరిష్కరించాలని గ్రామస్థులు ఎమ్మెల్యే సతీష్ కుమార్ ను కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి రాజిరెడ్డి,మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గట్టు ప్రశాంత్,గ్రామ శాఖ అధ్యక్షుడు నారాల రాజయ్య, బొమ్మగోని పర్శారములు,బొమ్మగొనీ వెంకటేశం, కల్వల చంద్రారెడ్డి,బండి మైసయ్య,కూన తిరుపతి, రైతులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఉద్యమిస్తేనే హక్కుల సాధన

### ప్రైవేటు ఉపాధ్యాయులకు సాంఘిక సంక్షేమ చట్టం చేయాలి

### రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్




జమ్మికుంట, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): సమాజ నిర్దేశకులైన ఉపాధ్యాయులు హక్కుల సాధన కోసం ఉద్యమిస్తేనే అనుకున్న లక్ష్యాలు నెరవేరుతాయని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. జమ్మికుంట పట్టణంలో శనివారం ట్రస్మా ఆధ్వర్యంలో హుజరాబాద్ నియోజకవర్గంలోని ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను గురుపూజోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ దేశంలో పని చేస్తున్న ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల కోసం సాంఘిక సంక్షేమ చట్టం అవసరమని, ఆ దిశగా ప్రతి ఒక్క ప్రైవేట్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుడు పనిచేయాలని కోరారు. నేటి సమాజంలో ప్రభుత్వ పాఠశాలల కంటే కూడా ప్రైవేటు పాఠశాలలలో విద్యార్థులు అధికంగా చదువుతున్నారని, వారికి చదువు చెప్పే గురువులు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారా ప్రజలను కదిలిస్తే నే తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందని, తెచ్చుకున్న తెలంగాణలో నేడు అనేక సంక్షేమ అభివృద్ధి ఫలాలు దక్కుతున్నాయని వెల్లడించారు. తెలంగాణ ఏర్పడడానికి ముందు కేవలం 200 గురుకుల పాఠశాలలు మాత్రమే ఉండేవని, నేడు వెయ్యి గురుకుల పాఠశాలలు ఉన్నాయని, 32 జిల్లాలలో 33 మెడికల్ కాలేజీ లను ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అని కొనియాడారు. కరోనా కష్టకాలంలో ప్రైవేటు ఉపాధ్యాయులు కనీస వసతులు లేక ఇబ్బందులు పడ్డారని వారి ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని ప్రభుత్వం వారికి చేయూతను అందించిందని గుర్తు చేశారు. 24 గంటల కరెంటు ఇస్తున్న తెలంగాణ ప్రభుత్వం గురించి మాజీ మంత్రి ,ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అనుచితంగా మాట్లాడుతున్నారని, నేడు ఏ ఒక్క రైతన్న బావి దగ్గరికి పోయి రాత్రిపూట కరెంటు మోటార్ వేస్తున్నారా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించుకోవడం ద్వారా,తెలంగాణ రాష్ట్రంలో నేడు అదనంగా కోటి ఎకరాల భూమి సాగు చేసుకుంటున్నామని, అది మనం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం ద్వారానే సాధ్యమైందని పేర్కొన్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, జడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, దేశి స్వప్న కో టి,ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శేషగిరిరావు, జమ్మికుంట అధ్యక్షులు తిరుపతిరెడ్డి, కాకతీయ విద్యాసంస్థల అధినేత ఆవిరినేని సుధాకర్ రావు, తోపాటు వివిధ మండలాల ఎంపీటీసీలు, సర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పొనగంటి మల్లయ్య, పి, సత్యనారాయణ రావు, స్థానిక కౌన్సిలర్లు పాఠశాల యజమాన్యాలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మెకు

# బిసి సంక్షేమ సంఘం మద్ధతు



కరీంనగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్టు ఉద్యోగులు గత పది రోజులుగా కలెక్టరేట్ ఎదుట నిర్వహిస్తోన్న సమ్మెకు బిసి సంక్షేమ యువజన సంఘం జిల్లా నాయకులు మద్దతు తెలిపారు ఈ మేరకు బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్‌లతో పాటు సంఘం నాయకులు శనివారం దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి నేషనల్ హెల్త్ మిషన్‌లో ఎలాంటి ఉద్యోగ, ఆరోగ్య భద్రత లేకుండా రెగ్యులర్ ఉద్యోగుల తో సమానంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. అన్ని రకాల ల్యాబ్ పరీక్షలు నిర్వహిస్తూ, కోవిడ్ మహమ్మారి సమయంలో కూడా కుటుంబాలకు దూరంగా ఉండి ఓ దశలో ప్రాణాలు పోతున్నా కూడా వారి ప్రాణాలకు తెగించి 24 గంటలు అందుబాటులో ఉండి సేవలు అందించారని గుర్తు చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులందరికీ పర్మినెంట్ చేస్తామని మాట ఇచ్చిన కెసిఆర్ ఆ మాటకు కట్టుబడి తక్షణమే ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్టు ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గండ్ల రమేష్, జిల్లా కార్యదర్శి పయ్యావుల మహేష్, బిసి యువజన సంఘం జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అన్నం శ్రీకాంత్, జిల్లా కోశాధికారి వెంకట్ రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి స్వప్న, నాయకులు గీత, మౌనిక, సంతోష్, బాలకృష్ణ, స్రవంతి, జ్యోష్ణ, ప్రకాష్, అరుణ్ కుమార్ తదితరలు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన జివి

మానకొండూర్, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): మండలంలోని పచ్చునూర్ గ్రామంలో శనివారం జరిగిన సర్పంచ్ నర్మెట వసంత వీరయ్యల కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకలకు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జివి.రామకష్ణారావు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి అధ్యక్షులు రామంచ గోపాల్ రెడ్డి, వైస్ ఎంపిపి మధుసూదన్ రెడ్డి, ఎంపిటిసి సభ్యులు గోపు రవీందర్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ దాసరి వేణుగోపాల్ రెడ్డి, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఇంచార్జి గుర్రం కిరణ్ గౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పారునంది కిషన్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు రామంచ ప్రవీణ్, నాయకులు పిట్టల శ్రీనివాస్, మందల రాజేందర్ రెడ్డి, ముత్తునూరి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## సుధాకర్‌రెడ్డిని పరామర్శించిన రామకృష్ణారావు

మానకొండూర్, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ పచ్చునూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు పిన్నింటి సుధాకర్ రెడ్డిని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు పరామర్శించారు. శనివారం సుధాకర్ రెడ్డి నివాసానికి వెళ్లి, ఆయన ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి అధ్యక్షులు రామంచ గోపాల్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ దాసరి వేణుగోపాల్ రెడ్డి, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఇంచార్జి గుర్రం కిరణ్ గౌడ్, నాయకులు పిట్టల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపి కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన ఎమ్మెల్యే



చిగురుమామిడి, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి తండ్రి, రిటైర్డ్ ఎంఇవో ముత్యాల మాధవరెడ్డి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ పరామర్శించారు. శనివారం నిర్వహించిన మాధవ రెడ్డి దశదిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, బిఆర్ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జివి.రామకృష్ణారావు, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, రైతు సమితి అధ్యక్షులు పెనుకుల తిరుపతి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆకావరం శివప్రసాద్, బిఆర్ఎస్ ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు, నాయకులు నాగిరెడ్డి హనుమంత సత్యనారాయణ ఎస్ కే సిరాజ్ దోమ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం మండల కమిటీ నియామకం



చిగురుమామిడి, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): మండల బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా సుందరగిరికి చెందిన శ్రీరామోజు రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా నవాబుపేటకు చెందిన పిల్లి తిరుపతి, యువత విభాగం అధ్యక్షులుగా రేకొండకు చెందిన మోర ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా గాగిరెడ్డిపల్లికి చెందిన గట్టు ప్రశాంత్‌లను నియమిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ప్రకటించారు. ఈ మేరకు బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ శనివారం వారికి నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో బిసిల హక్కుల సాధన కోసం, బిసిల అభ్యున్నతి కోసం కృషి చేస్తామన్నారు. తమ నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు నాగుల కనుకయ్య గౌడ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు యెన్నం ప్రకాష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘ నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, పెసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మనం
నిజామాబాద్
కామారెడ్డి

# గులాబీ గూటికి చేరిన కాంగ్రెస్, బిజెపి నేతలు



ఆర్మూర్, సెప్టెంబర్ 9 (మనం న్యూస్)ః ఆర్మూర్ నియోజకవర్గానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో పాటు వివిధ ప్రజా, కుల సంఘాలకు చెందిన వారు శనివారం భారీ సంఖ్యలో బిఆర్ఎస్‌లో చేరారు. మాక్లూర్ మండలం అమ్రాద్ గ్రామానికి చెందిన వీడీసీ ప్రతినిధులు, ముదిరాజ్ సంఘ సభ్యులు, డొంకేశ్వర్ మండలం గంగాసారం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిజెపిలకు చెందిన నాయకులు, మాక్లూర్ మండలం కల్లెడ గ్రామానికి చెందిన పద్మశాలీ సంఘం సభ్యులు, చిన్నాపూర్ గ్రామ మైనారిటీ సోదరులతో పాటు పలు కుల సంఘాల సభ్యులు, ఆర్మూర్ మండలం పిప్రి గ్రామానికి చెందిన కుమ్మరి సంఘం సభ్యులు, ఆర్మూర్ పట్టణంలో మామిడిపల్లి ఎస్ ఎస్ కే సర్వసమాజ్ సభ్యులు ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సమక్షంలో పెద్ద ఎత్తున బీఆర్ ఎస్ పార్టీలో చేరారు. అంకాపూర్ లోని జీవన్ రెడ్డి నివాసంలో శనివారం జరిగిన కార్యక్రమంలో వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేక మంది బిఆర్ఎస్ బాట పట్టారన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం ఇస్తామన్నారు. అభివృద్ధి, సంక్షేమానికే ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలు పట్టం కడుతున్నారని ఆయన తెలిపారు.

## జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన వినయ్ రెడ్డి



ఆర్మూర్, సెప్టెంబర్ 9 (మనం న్యూస్)ః మండలంలోని గోవింద్‌పేట్ గ్రామానికి చెందిన పాత్రికేయుడు గోలి పురుషోత్తం తండ్రి ఆనందం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, శనివారం ఆయన కుటుంబాన్ని ప్రొద్దుటూరు వినయ్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆనందం చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.

## పండుగలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

**అదనపు సిపి జయరాం**



బోధన్, సెప్టెంబర్ 9 (మనం న్యూస్)ః వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ పండుగలను సామరస్యంగా జరుపుకోవాలని అదనపు సిపి జయరాం సూచించారు. శనివారం బోధన్ పట్టణంలో పోలీసులు శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణంలోని అన్ని మతాల పెద్దలు వినాయక నిమజ్జన, మిలాద్ ఉన్ నబీ పండగలు ఒకే రోజు నిర్వహించడం వల్ల ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు పై చర్చించారు. ఈ కార్యక్రమంలో బోధన్ అర్డిఒ రాజగౌడ్, బోధన్ ఇంచార్జి ఎసిపి రవీందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖమర్ హైమద్, బోధన్ టౌన్ ఎస్ఎచ్ఒ ప్రేమ్ కుమార్, బోధన్ రూరల్, రుద్రూర్ సిఐ లు శ్రీనివాస్ రాజు, జయేశ్ రెడ్డి, బోధన్ రూరల్, రుద్రూర్, వర్ని, ఎడపల్లి, రెంజల్ ఎస్ఐలు హిందూ,ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి తోనే తెలంగాణ సాధన

వెల్గటూర్, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. శనివారం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బతుకమ్మలతో, డప్పు చప్పుళ్లతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆనంతరం మంత్రి మాట్లాడు తూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన వీర నారి చాకలి ఐలమ్మ అని గుర్తు చేశారు. నాటి రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాట పటిమ చూపి నేటి తెలంగాణ మలిదశ ఉద్యమానికి బాటలు వేసిందని కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తూ ఆమెను గౌరవించుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొన్నం స్వరూప తిరుపతి గౌడ్, ఏఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్,ఎండపల్లి సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు గూడ రాంరెడ్డి, ఏలేటి కృష్ణా రెడ్డి, భారాస అద్యక్షులు సింహాచలం జగన్, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**అశోక్ అవారి నా 'గొడవ'**

ఫాసిజం..
నియంతృత్వ చిమ్మచీకట్లను
సిరాక్షరాలతో
చీల్చిన చండశాసనుడు !
రాచరికపు వ్యవస్థల
ఆంక్షల్ని పదతూణీరాలతో
గురితప్పక ఛేదించిన
మేటి కవితా విలుకాడు!
పదవి ముదిరిన ఊసరవెల్లుల
నిర్బంధాలకు భీతిల్లక
తెలగాణ మాగాణయాసతో
గర్జించిన కవన కేసరం !
నాజిజానికి తలవంచక
పదవులకాశపడక
ధిక్కార సన్యాసం చేయక
తన అక్షర విన్యాసంతో
లొల్లికి దిగిన కావ్య క్రియాశీలి !
భాస,యాసలకు వన్నెతెచ్చి
కైతల 'గొడవ' గొడవ చేసి
అస్థిత్వాన్ని గెలిపించిన కాళోజీ !
జయహో ! జయజయహో !!

## ఎలాంటి ఆంక్షలు లేకుండా బీడీ కార్మికులకు పెన్షన్ చెల్లించాలి

**ఐఎఫ్టీయు నాయకులు మల్లేష్**



బోధన్, సెప్టెంబర్ 9 (మనం న్యూస్)ః తెలంగాణ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ ప్రకారం బీడీ కార్మికులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా పెన్షన్లు అందించాలని ఐఎఫ్టీయు నాయకులు మల్లేష్ అన్నారు. శనివారం అమ్దాపూర్ గ్రామం బీడీ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2014 నుండి బీడీలు చేస్తూ, పీఎఫ్ సభ్యులుగా ఉండి కూడ అర్ధంపర్ధం లేని కటాఫ్ డేట్ మూలంగా జీవన భృతి రానటువంటి కార్మికులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే వారందరికీ ఇచ్చిన మాట ప్రకారం జీవనభృతిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం బీడీ కార్ఖానాలు కార్మికులకు నెలలో నాలుగు రోజుల నుండి పది రోజులలోపే పని కల్పిస్తున్నారని, దీనితో వారి కుటుంబాల పోషణకు చాలా భారంగా మారిందన్నారు. బీడీ కార్మికులకు ప్రస్తుతం చెల్లిస్తున్న 2016 లను 4,000 ల కు పెంచాలన్నారు. ఈ నెల 12న తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన చలో నిజామాబాద్ కార్యక్రమానికి బీడీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సావిత్రి, గోదావరి, లక్ష్మి, భాగ్య, సునంద తదితరులతోపాటు బీడీ కార్మికులందరూ పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు 21న బకాయిల చెల్లింపు

**టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి**

మంచిర్యాల, సెప్టెంబర్ 9 ( మనం న్యూస్ ) : సింగరేణి కార్మికులకు రావలసిన 11వ వేజ్ బోర్డుకు సంబంధించిన 23 నెలల బకాయిలు చెల్లింపుకు తెరపడింది. ఈ నెల 21వ తేదీన మొత్తం ఒకే దఫా చెల్లించడానికి సింగరేణి యాజమాన్యంతో చర్చించి ఒప్పించినట్లు గుర్తింపు సంఘం టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బకాయిల చెల్లింపు విషయంలో కార్మికులకున్న అనుమానాలు నివృత్తి చేస్తున్నామన్నారు, దీంతో అపోహలు తొలగిపోతాయి అన్నారు. కోల్ ఇండియాలో ఈ నెల 3న కార్మికులకు బకాయిలు చెల్లించి విషయాన్ని టి బిజికెఎస్ గౌరవాధ్యక్షులు కల్వకుంట్ల కవిత దృష్టికి తీసుకెళ్లగా, ఆమె సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్‌తో మాట్లాడినట్లు రాజిరెడ్డి తెలిపారు.